క్లుప్తంగా

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల: ఇంటర్నెట్‌ను సరిగా వినియోగించుకోవాలని ఎస్‌ఎస్వీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ అన్నారు. బుధవారం ఎస్‌ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ మల్లికార్జున్, మునీందర్ రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తాం


కల్వర్టును పరిశీలిస్తున్న చైర్మన్

రాయికల్: పట్టణంలోని బతుకమ్మ ఘాట్‌కు వెళ్లేమార్గంలో ఇటీవల కురిసిన వర్షాలతో తెగిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. బుధవారం తెగిపోయిన బ్రిడ్జిని పరిశీలించారు. బతుకమ్మ పండగ సమీపిస్తున్న నేపథ్యంలో పనులు త్వకగా పూర్తిచేయాలన్నారు. ఆయనవెంట కౌన్సిలర్ మహేశ్‌గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాంమూర్తి, నాయకులు ఎలిగేటి అనిల్‌కుమార్, హుస్సేన్, సోహేల్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి

మల్లాపూర్ : విద్యార్థి దశ నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని మోడల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సరోజనదేవి అన్నారు. మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌ను బుధవారం సందర్శించారు. రికార్డులు, విద్యార్థులు, ఆధ్యాపకుల హాజరుశాతాన్ని పరిశీలించారు. వసతులపై ఆరా తీశారు. విద్యార్థులు లక్ష్యం చేరేందుకు పట్టుదలతో చదవాలన్నారు. చిట్టాపూర్‌కు చెందిన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. సూపరింటెండెంట్ సంతోష్ పాల్గొన్నారు.

మండలానికి 16,149 బతుకమ్మ చీరెలు

కథలాపూర్: మండలానికి 16,149 బతుకమ్మ చీరెలు వచ్చినట్లు ఎంపీవో గంగాధర్ బుధవారం తెలిపారు. వీటిని గ్రామాలవారీగా సరఫరా చేశామన్నారు. గురువారం ఆయా గ్రామాల్లో పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామాలవారీగా చీరెలతోపాటు లబ్ధిదారుల జాబితాను పంపింకచినట్లు తెలిపారు.

గోశాలలో పారాయణం

జగిత్యాలరూరల్: మండలంలోని తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలలో ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం బుధవారం మూడోరోజు నిర్వహించారు. మహిళలు గోశాలలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పూటూరి అశోక్‌బాబు, రమాదేవి, ఓంకార్‌నాథ్, నవత పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

జగిత్యాల: పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మన జగిత్యాల అభివృద్ధి ప్రదాత సంజయ్‌కుమార్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 25వ వార్డులో సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూంలు అందాయన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కౌన్సిలర్ రాము, జగదీశ్వర్, పవన్, పాల్గొన్నారు.

7 మహాపాదయాత్ర ప్రారంభం

జగిత్యాలటౌన్: మాదిగల విశ్వరూప మహాపాదయాత్రతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 7న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ముందస్తు అరెస్ట్

రాయికల్: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల సాధన కోసం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించే నిరసనకు వెళ్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమాదేవి, రజిత, సుమలత, సువర్ణ, వనితను ముందస్తు అరెస్ట్ చేశారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా


ఇటీవల రాయికల్‌లో అర్ధరాత్రి వేళ బోల్తాపడిన ఇసుక ట్రాక్టర్


కొత్తపేట వాగు నుంచి ఉదయం పూట ఇసుక అక్రమ రవాణా

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

రాయికల్: రాయికల్ మండలంలో అర్ధరాత్రి, వేకువజామున ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో రోజూ ఒక్కో ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి నుంచి వేకువజాము వరకు 5–6 ట్రిప్పులు రవాణా చేస్తూ అందినంత దండుకుంటున్నారు.

రెండే ఇసుక రీచ్‌లు

రాయికల్ మండలం ఇటిక్యాల, జగన్నాథపూర్‌లో ఇసుక రీచ్‌లకు ప్రభుత్వం అనుమతించింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతితో ఇసుక సరఫరా చేయాల్సి ఉంటుంది. కానీ, మండలంలోని మూటపల్లి, చింతలూరు, ఇటిక్యాల, బోర్నపల్లి వాగుల్లోంచి అక్రమార్కులు రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోకుండా రోజూ 5–10 ట్రిప్పులు ఇసుక రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రిప్పునకు రూ.3 వేల నుంచి రూ.4 వేలు, సన్నరకం ఇసుకకు రూ.4 వేల నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. కాగా రెండురోజుల క్రితం రాయికల్ పట్టణంలో మూటపల్లి గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ మైనర్ బాలుడు ట్రాక్టర్ పైనుంచి కిందపడటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, పోలీసుశాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక రవాణాకు చెక్ పెడతాం



రాయికల్ మండలం నుంచి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం. మొన్నటి వరకు సిబ్బంది కొరత ఉండేది. ప్రస్తుతం ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం.

– ఖయ్యూం, తహసీల్దార్

మైనర్లు నడిపితే చర్యలు



రాయికల్ మండలంలోని ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి. మైనర్లను డ్రైవర్లుగా పెట్టుకుంటే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తాం. అక్రమ ఇసుక రవాణా చేస్తే మైనింగ్, రెవెన్యూ అధికారులకు అప్పగిస్తాం.

– అజయ్, ఎస్సై

సేవాభావం పెంపొందించుకోవాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

జగిత్యాల: విద్యార్థులు విద్యార్థి దశనుంచే సవాభావం పెంపొందించుకోవాలని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఎలాంటి సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ పడాల తిరుపతి, మహిళా సాధికారత కో– ఆర్డినేటర్ అశ్విని పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ని సద్వినియోగం చేసుకోవాలి


ప్రొసీడింగ్స్ అందజేస్తున్న చైర్మన్లు

ధర్మపురి : నిరుపేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసునకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, ఏఎంసీ చైర్మన్ రాజేశ్, కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

అంజన్న ఆలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్ల పూజలు

జగిత్యాలటౌన్: సమస్యలు పరిష్కరించి పేస్కేలు అమలు చేయాలని ఈ పంచాయితీ ఆపరేటర్లు చేపట్టిన శాంతియుత సమ్మెలో భాగంగా బుధవారం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కపీంద్రకు వినతిపత్రం ఇచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రాజెక్టు మేనేజర్లు, పంచాయితీ ఆపరేటర్లకు పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు గొట్టె రమేశ్, నాయకులు పల్లికొండ సంతోష్‌కుమార్, గంగమల్లు, వెంకటరమణ, నాగమణితో పాటు జిల్లాలోని ఈ పంచాయితీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

రాయికల్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని ఖాళీ చిప్పలతో నిరసన తెలిపారు.పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు చిలువేరి లక్ష్మీ, నీలాబాయి, శంకరమ్మ, రాధ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: గ్రామాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రాజేందర్ రావు, ఎంపీపీ శోభ పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం సరఫరా చేసిన స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా పరికరాలను ప్రభుత్వమే సరఫరా చేస్తోందన్నారు. ఎంపీడీవో పుల్లయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జ్యోతిష్య పండితుడికి ఘన నివాళి

జగిత్యాల: జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు నంబి పార్థసారథి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా జగిత్యాలలోని తహసీల్ చౌరస్తాలో జిల్లా వాసులు, మిత్రబృందం కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేద పండితులు పార్థసారథి మృతి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుండేటి రాజు, నగేశ్, గాజుల రాజేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చేపపిల్లలు పంపిణీ

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల గంగపుత్రులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ బుధవారం లక్షా యాభై వేల చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మత్స్యకార్మిక శాఖ అధికారులు, సర్పంచులు, గంగపుత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మూటపల్లిలో ఇసుక టెండర్

రాయికల్: మండలం మూటపల్లి వాగులోంచి ఇసుకను అక్రమంగా తరలించేందుకు టెండర్లు వేయగా గ్రామానికి చెందిన సతీశ్ అనే యువకుడు సంవత్సరానికి రూ.6.03 లక్షలకు టెండర్ దక్కించుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

సమస్యల పరిష్కారం కోసం పోరాటం

రాయికల్: యాదవుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కుమ్మరిపల్లి, ఉప్పుమడుగు, కట్కాపూర్, ధర్మాజీపేట, తాట్లవాయి గ్రామాల్లో యాదవ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు యాదవులకు చేరేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్‌యాదవ్, నాయకులు రెబ్బాస్ మల్లయ్య, మల్లేశ్, గంగుల శ్రీనివాస్, అంకతి రాజు, అంజయ్య, నాగరాజు, సోమేశ్ పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

సారంగాపూర్: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు హక్కుల సాధన కోసం గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో పాల్గొననున్నట్లు బీర్‌పూర్ ఎంపీడీవో రామకృష్ణ రాజుకు పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

జీపీ కార్మికుల ఆందోళన


నిరసన తెలుపుతున్న కార్మికులు

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్‌లో గ్రామ పంచాయితీ కార్మికులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. నాలుగు నెలలుగా తమకు వేతనాలు చెల్లించటం లేదని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమకు వేతనాలు విడుదల చేయాలని కోరారు.

మినీ బస్‌షెల్టర్ ప్రారంభం

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేటలో వుయ్యాల సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సుమన్ యూత్ ఆధ్వర్యంలో నిర్మించిన మినీ బస్‌షెల్టర్‌ను సుకుమార్ తండ్రి నర్సయ్య బుధవారం ప్రారంభించారు. కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి హాజరై మాట్లాడారు. సుకుమార్ చిన్న వయస్సులోనే మృతిచెందడం బాధాకరమని, ఆయన జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ సభ్యులు సృజన్, బొల్లం రాజు, రఘు, సుమన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మల్లాపూర్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వీవీరావుపేటలో ప్రధాన కూడలి వద్ద ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కానిస్టేబుళ్లు సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మల్యాల: మండల కేంద్రానికి చెందిన ముకుందు అనిల్ రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స నిమిత్తం తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ మండలాధ్యక్షుడు కీసర గణేశ్ (ఆర్మీ) సభ్యుల సహకారంతో రూ.13వేల ఆర్థికసాయం అందించారు. బొజ్జ నర్సయ్య, దయానంద్, లవణ్, దొంతరవేని శేఖర్, కోరెపు వెంకటేశ్, గడుగు రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : మండలంలోని డబ్బా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రసూరి పెంటయ్య అనారోగ్యంతో మృతిచెందగా అంత్యక్రియల కోసం సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్ బుధవారం కుటుంబ సభ్యులకు రూ.10వేలు నగదు అందజేశారు. ఇక్కడ గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్మపురి : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను ఆవిష్కరించారు. ధర్మపురి, బీర్‌పూర్ మండలాల అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంపీడీవో ప్రవీణ్, రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సజ్జనపు జనార్దన్, ఆయా మండలాల అధ్యక్షులు అయ్యోరి సత్యం, గౌరవాధ్యక్షులు రేచవేణి శ్రీనివాస్, మెరుగు రమేశ్ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్ : మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శివాలయం అభివృద్ధి కోసం రూ.5 లక్షలు, శాలీవాహన సంఘం అభివృద్ధికి రూ.2.50 లక్షలు మంజూరు కాగా, బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత కాపీలను గ్రామ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, గ్రామ అధ్యక్షుడు రత్నాకర్, నాయకులు వెంకటేశ్, సతీశ్, లక్ష్మీనర్సయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, వేణు, నరేశ్, చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బదిలీలు చేపట్టాలని వినతి

జగిత్యాలరూరల్: డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీలు వెంటనే చేపట్టాలని గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) జిల్లా శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఐదేళ్లుగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నామని, డిగ్రీ కళాశాల అధ్యాపక, సిబ్బందికి వెంటనే సాధారణ బదిలీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీజీసీటీఏ జిల్లా అధ్యక్షుడు హర్‌జ్యోత్ కౌర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, మహిళా కార్యదర్శి మానస, సభ్యులు బండి అశోక్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, కొప్పుల చిత్రపటాలకు క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీటీసీ నాయకులు

వెల్గటూర్: మండలం స్తంభంపల్లి గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ రద్దు చేసి ఇథనాల్ స్థానంలో వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు చేయడం పట్ల ఎంపీటీసీ పాడేటి సతీశ్ ఆధ్వర్యంలో మూడు గ్రామాల ప్రజలతో కలిసి ఇథనాల్ ప్రతిపాదిత స్థలంలోనే సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఇథనాల్ స్థానంలో వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు చేసినందుకు పాశిగామ, స్థంభంపల్లి, వెంకటాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెల్గటూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాడేటి రవి, బీఆర్‌ఎస్ స్తంభంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తొగిటి ప్రభాకర్, భూపెల్లి ఆనంద్, సింహాచలం, మూడు గ్రామాల యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు..

ఇథనాల్ పరిశ్రమ రద్దు చేయడం పట్ల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు గ్రామాల ప్రజలతో కలిసి ఇథనాల్ ప్రతిపాదిత స్థలంలోనే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు, ప్రజలు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని ‘ఆశా’ల నిరసన


మల్యాల : రాస్తారోకో చేస్తున్న ఆశా కార్యకర్తలు


రాయికల్‌లో భిక్షాటన చేస్తున్న ఆశా కార్యకర్తలు

ధర్మపురి : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశాలు వినూత్న నిరసన తెలిపారు. వేతనం పెంచడంతోపాటు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉపాధ్యక్షురాలు బి. యశోద, ప్రధాన కార్యదర్శి సత్యగంగు, కార్యదర్శి జయ, కోశాధికారి హరిత తదితరులున్నారు.

కొండగట్టు(చొప్పదండి): మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ ఆశావర్కర్లు నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రాయికల్: ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె బుధవారం పదో రోజుకు చేరింది. రూ.18 వేల వేతనం, ఉద్యోగ భద్రత కల్పంచాలని వారు కోరారు. ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. బుధవారం ఆశావర్కర్లు బస్టాండ్ ఆవరణలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.

రాస్తారోకో

మల్యాల: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు మల్యాల అడ్డరోడ్డుపై జగిత్యాల– కరీంనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేశారు. రూ.18వేల వేతనం, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. బీజేపీ నాయకులు ఆశాకార్యకర్తలకు సంఘీభావం తెలిపారు.

మల్లాపూర్‌లో

మల్లాపూర్ : మండలకేంద్రంలో ఆశావర్కర్లు వినూత్న నిరసన తెలిపారు. సిరిపూర్ సర్పంచ్ నల్ల బాపురెడ్డి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. రూ.18వేలతోపాటు ఉద్యోగ భద్రత, తదితర సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు కోరారు. నిరసనలో లయ, శిరీష, సరిత, భూదేవి, ప్రేమలత, లావణ్య, స్వప్న, రమ, వసంత, లత, శాంత, మమత, రాజేశ్వరి, మనమ్మ, శారద, నవ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సంబరాలు


సమ్మె విరమించిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

కథలాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెను విరమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాముల సునీత బుధవారం తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో కలిసి ఆమె మాట్లాడారు. మంత్రులతో అంగన్‌వాడీ టీచర్ల సంఘం నాయకులు జరిపిన చర్చలు సఫలమయ్యాయన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ. 2 లక్షలు, ఆయాకు రూ. 1లక్ష, పీఆర్‌సీలో వేతనం పెంపు చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

‘జువ్వాడి’కి ఘన నివాళి


ధర్మపురి : నివాళి అర్పిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

కోరుట్ల/మెట్‌పల్లి/ధర్మపురి/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం : మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జయంతిని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గంలోని పలు మండలాల్లో బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ధర్మపురి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, రత్నాకర్‌రావు తనయులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు